
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
సోమవారం 7 అక్టోబరు 2024


ధరల మంట


మహబూబాబాద్ మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న కూరగాయలు

- రోజురోజుకు పెరుగుతున్న కూరగాయలు, నిత్యావసర సరుకుల రేట్లు
- నిరుపేద, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం
- భారీ వర్షాలతో పాడైన పంటలు
- నియంత్రించాలని వేడుకోలు

ధరలు ఇలా..(కిలో)

	గతంలో	ప్రస్తుతం
టమాట	రూ.50	రూ.100
బీరకాయ	రూ.40	రూ.100
దోసకాయ	రూ. 40	రూ.80
దొండకాయ	రూ. 40	రూ.80
గోరుచిక్కుడు	రూ.40	రూ.80
మిర్చి	రూ.80	రూ.120
క్యారెట్	రూ.60	రూ.100
కొతిమీరా	రూ.50	రూ.100
పూదీనా	రూ.50	రూ.100
సోరకాయ(1)	రూ.20	రూ.50
ఆలుగడ్డ	రూ.30	రూ.50
బీట్‌రూట్	రూ.30	రూ.60
వంకాయ	రూ.40	రూ.80

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 6 : పెరుగుతున్న నిత్యావసరాలు, కూరగాయల ధరలతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. రోజురోజుకు రేట్లు అధికమవుతోండటంతో ఆర్థిక భారం పడి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇటీవల కుసిన భారీ వర్షాలతో కూరగాయల తోటలు పాడైపోవడం అధిక ధరల పెరుగుదలకు ఓ కారణంకాగా, మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.

బియ్యం ధరలు సైతం విపరీతంగా పెరగడంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఏమి కొనాలో పాలుపోని పరిస్థితి నెలకొంది. రెక్కాడితే డొక్కాడని నిరుపేద, మధ్య తరగతి ప్రజల జీవనం ఆగమ్యగోచరంగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కూరగాయలు, వరి, పత్తి, మిర్చి ఇతరత్రా పంటలు పూర్తి దెబ్బతిన్నాయి. దీంతో కూరగాయల దిగుమతి తగ్గుముఖం పట్టడం వినియోగం పెరగడంతో వాటి ధరలకు రెక్కలొచ్చాయి. ఇక బియ్యం ధరలయితే మాట్లాడుకునే పరిస్థితి కూడా లేదు. నిత్యావసర సరుకులు మంచి నూనె, ఎల్లిపాయలు, అల్లం, పప్పుల ధరలు పెరిగిపోయి సామన్యుడి జేబుకు చిల్లు బడుతోంది. రోజు పనులు చేసుకుని జీవనోపాధి పొందె కూలీలు రెండుపూటల కడుపునిండా ఆహారం తినలేని పరిస్థితి నెలకొంది.

భారీ వర్షాలతో పాడైన పంటలు..

మహబూబాబాద్ జిల్లాలో సెప్టెంబరు మాసంలో కురిసిన భారీ వర్షాలకు పంటలు పాడైపో యాయి. కూరగాయల తోటలు, పంటలు సైతం దెబ్బతిన్నాయి. అనంతరం ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో పెరగడంతో ఉన్న కాస్త పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోయింది. దీంతో కూరగాయల ధరలు గణనీయంగా పెరిగిపోయాయి. ఏ కూరగాయలు కొనాలన్నా ధరలు మండిపోవడంతో సామాన్య ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. గత కొద్ది రోజుల కిందట ఉన్న ధరలు అమాంతం పెరిగిపోవడంతో వినియోగదారులపై ఆర్థిక భారం పడుతోంది. కూలీలు, చిరు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కిలో కొత్తిమీర ధర గతంలో రూ.50 ఉంటే ప్రస్తుతం రూ.100 ధర పలుకుతోంది. ఆకుకూరల ధరలను సైతం మందలించే పరిస్థితి లేదు. పాలకుర రూ.200 ధర పలుకుతోంది. బచ్చలికూర, చుక్కకూర గతంలో రూ.10కి నాలుగు నుంచి ఐదుకట్టలు ఇస్తే ప్రస్తుతం రూ.5కు ఒక కట్టమాత్రమే ఇస్తున్నారు. ఇది కూడా ఉదయం వేళల్లో మార్కెట్‌కు వెళ్తేనే లభిస్తున్నాయి. టమాట కిలో రూ.50 ఉంటే అది రూ.100కు పెరిగింది. ఇలా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి రెండింతలయ్యాయి.

మహబూబాబాద్ జిల్లాలోని సాలార్‌తండా, మల్యా ల, అమనగల్, సింగారం, ఈదులపూసపల్లి, పర్వతగిరి, రజాలిపేట, కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి, కల్వల, నేరడ, బొజ్జన్నపేట తదితర గ్రామాలతో పాటు గిరిజనతండాల్లో రైతులు కూరగాయల పంటలను సాగు చేశారు. వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, మదనపల్లితో పాటు స్వరాష్ట్రంలోని సికింద్రాబాద్, హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుంచి కూరగాయలను వ్యాపారులు దిగుమతి చేసుకోవడంతో రవాణా చార్జీలు పెరిగి, ధరలు మండిపోతున్నాయి.

నిత్యావసర సరుకుల ధరలు పైపైకి..

భారీ వర్షాలతో ఓవైపు కూరగాయల ధరలు మండి పోతుండగా.. నిత్యావస సరుకుల ధరలు సైతం ప్రజలను బెంబెలెత్తిస్తున్నాయి. గతంలో బియ్యం క్వింటాకు రూ. 5600 నుంచి రూ.5800 ఉంటే ప్రస్తుతం అవి రూ.6500 వరకు పెరిగాయి. నిత్యం వంటకాల్లో వినియోగించే నూనె లీటరు ప్యాకెట్‌రూ.120 ఉంటే అది రూ.140కి చేరింది. శనిగపప్పు, మినపప్పు ధరలు స్వల్పంగా పెరగగా ఎల్లిపాయలు కిలో రూ.180 నుంచి 200 ఉంటే ఏకంగా అది రెట్టింపై రూ.400 ధర పలుకుతోంది. ఇక ఉల్లి ధర కోయకుండానే కన్నీళ్లు తెప్పిస్తోంది. అది కూడా గతంలో కిలో రూ.25 ఉంటే రూ.60కి పెరిగింది. ఇలా నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు పెరగడంతో సామన్య, మధ్య తరగతి ప్రజలపై భారం ఆర్థికంగా చితికిపోతున్నారు. ధరలను నియంత్రించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

పంటలు దెబ్బతినడంతో పెరిగిన ధరలు

- మేదరమెట్ల వెంకట్రావు , కూరగాయల వ్యాపారి, మానుకోట



కూరగాయల ధరలు భారీగా పెరగడంతో కొనుగోళ్లు తగ్గాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిని దిగుబడి తగ్గింది. దీంతో దూర ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకోవడంతో రవాణా చార్జీలు, ఇతరత్రా ఖర్చులతో ధరలు పెరుగుతున్నాయి. కూరగాయల ధరలు పెరిగి కొనుగోళ్లు తగ్గడంతో పెట్టిన పెట్టుబడులు కూడ రావడం లేదు.

రూ.500లకు సగం సంచి కూరగాయలే వస్తున్నాయి

- ముల్క చంద్రకళ , గృహిణి, కేసముద్రం స్టేషన్



కూరగాయలు కొనేందుకు రూ.500 తీసుకువెళ్తే సగం సంచి కూడా నిండలేదు. టమాట తదితర కూరగాయలన్నీ కిలో రూ.100ల చొప్పున విక్రయిస్తున్నారు. మరోవైపు ఉల్లిగడ్డతోపాటు వంట నూనెల ధరలు అమాంతం పెరిగాయి. 15 రోజుల క్రితం నూనె ప్యాకెట్ రూ.120 ఉండగా ప్రస్తుతం రూ.140కు చేరింది. నూనె ధరలు చూస్తే పండగ పూట మహిళలు సంతోషంగా పిండివంటలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది.

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో మెరిసిన సుకన్య

- దక్షిణాఫ్రికా కామన్‌వెల్త్ క్రీడల్లో 76 కేజీల విభాగంలో రజిత పతకం
- ఆనందం వ్యక్తం చేస్తున్న జగ్యాతండావాసులు


రజిత పతకం సాధించిన తేజావత్ సుకన్య

సీరోలు, అక్టోబరు 6 : మండలంలోని జగ్యతండాకు చెందిన తేజావత్ సుకన్య పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటింది. దక్షిణాఫ్రికాలోని సన్‌సిటీలో ఈనెల 4వ తేదీన ప్రారంభమై 13 వరకు కొనసాగనున్న కామన్ వెల్త్ పవర్ లిసిఫ్టింగ్ పోటీల్లో రజిత పతకం సాధించి తెలంగాణ ఖ్యాతిని చాటింది. ఈనెల 4న జరిగిన 76 కేజీల పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న సుకన్య ద్వితీయ స్థానంలో నిలిచి, రజిత పతకం సొంతం చేసు కుంది. ఈ ఏడాది జూలై 3 నుంచి 9 వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన 76 కిలోల విభాగంలో ఆసియా, ఆఫ్రికా పవర్‌లిఫ్టింగ్ అంతర్జాతీయ పోటీ ల్లో పాల్గొన్న సుకన్య స్వర్ణపతకం సాధించి, దేశఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసింది. దక్షిణాఫ్రికాలో జరుగు తున్న పవర్‌లిఫ్టింగ్ 76 కిలోల విభాగంలో రజిత పతకం సాధించడానికి సహకరించిన అనిల్‌కుమార్ చలమాలసెట్టికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సుకన్య పవర్‌లిఫ్టింగ్ పోటీల్లోనే కాకుండా వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో కూడా అంతర్జాతీయస్థాయిలో పతకాలు సాధించారు. కాగా, సుకన్య ప్రపంచస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లోరజిత పతకం సాధించటం పట్ల మండలంలోని జగ్యాతండా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రేపటి మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 6 : నిరుద్యోగ యువతీయువకులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8న మానుకోట పట్టణం ఏబీ ఫంక్షన్‌హాల్లో నిర్వహించే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ ఆదివారం ఒకప్రకటనలో కోరారు. ఈ జాబ్‌మేళాలో 40 పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని, 2 వేలకుపైగా ఉద్యోగావకాశాలు ఉన్నాయని చెప్పారు. జాబ్‌కు ఎంపికైన వారికి నెలకు రూ.12 వేలనుంచి వేతనం ఉంటుందన్నారు. పది, ఇంటర్, డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, అండ్ ఫార్మసి పూర్తి చేసిన అభ్యర్థులు ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వాల్‌పోస్టర్‌లోని స్కానర్ ద్వారా స్కాన్ చేసి బయోడేటా ఫారంను పూర్తి చేయాలన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే యువతీయువకులు బయోడేటా ఫాంతో పాటు జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.


కేసముద్రం మార్కెట్లో నీళ్లలో తడిచిన మొక్కజొన్నలు

వర్షానికి తడిసిన మొక్కజొన్నలు

కేసముద్రం, అక్టోబరు 6 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఆరబెట్టుకున్న మొక్కజొన్నలు ఆదివారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వర్షానికి తడిచిపోయాయి. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో సుమారు 15 నిమిషాలపాటు ఏకధాటిగా వర్షం పడింది. దీంతో ఓపెన్ యార్డులో ఆరబెట్టుకున్న దాదాపు 30 మంది రైతులకు చెందిన మొక్కజొన్న రాశులు వర్షంతో తడిచిపోయాయి. టార్పాలిన్లు కప్పుకున్నప్పటికీ వరదనీరు కింద నుంచి వెళ్లడంతో సరుకు తడిచింది. మార్కెట్‌కు సెలవు రోజు కావడంతో ఆరబెట్టుకున్న రైతుల సరుకే ఓపెన్ యార్డులో ఉంది

పిడుగు పడి వ్యక్తికి తీవ్రగాయాలు


చికిత్స పొందుతున్న ఆర్.సింగారం

నెల్లికుదురు, అక్టోబరు 6 : పిడుగుపడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహులగూడెంలో చోటు చేసుకొంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు రాష్ట్రం వెల్లూరు జిలా పేర్వార్ వట్టం గ్రామానికి చెందిన ఆర్.సింగారం అనేవ్యక్తి నర్సింహులగూడెం గ్రీన్‌ఫీల్డ్ హైవే క్యాంపు కార్యాలయంలో ఇంజనీరుగా విధులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో క్యాంపు ఆవరణంలో ఆర్ సింగారం మొబైల్‌ఫోన్ మాట్లాడుతున్న క్రమంలో ఒక్కసారిగా వర్షం రావడంతో పిడుగు పిడింది. దీంతో ఆయనకు త్రీవ గాయాలు కాగా, మహమబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆర్.సింగారం పరిస్థితి విషమంగా ఉన్నట్లు క్యాంపు కార్యాలయ సిబ్బంది తెలిపారు.

పాడిగేదె మృతి

కేసముద్రం : మండలంలోని నారాయణపురం క్యాంపుతండాలో ఆదివారం పిడుగుపాటుకు ధరంసోత్ రామచంద్రుకు చెందిన పాడి గేదె మృతి చెందింది. చెల్క వద్ద చెట్టుకు గేదెను కట్టేసి ఉంచగా అదే ప్రాంతంలో పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. గేదె విలువ సుమారు రూ.40 వేలు ఉంటుందని చెప్పారు.

తుది ఘట్టానికి వీసీ ఎంపిక ప్రక్రియ

- ముగ్గురిని ఎంపిక చేసిన సెర్చ్ కమిటీ
- ఒక్కరిని ఎంపిక చేయనున్న గవర్నర్

కేయూ క్యాంపస్, అక్టోబరు 6 : కాకతీయ యూనివర్సిటీ కొత్త వీసీ ఎంపిక ప్రక్రియ ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో ఆదివారం సెర్చ్ కమిటీ సమావేశమై కేయూ కొత్త బాస్ ఎంపికను ఖరారు చేసింది. కేయూ వీసీకి దరఖాస్తులు చేసిన 158 మంది ప్రొఫెసర్లలో వారికున్న అర్హతల మేరకు ముగ్గురి పేర్లను సీల్డ్ కవర్‌లో రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం పంపారు. వీరి ముగ్గురిలో ఒక్కరిని కేయూ వైస్‌చాన్స్‌లర్‌గా సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు రాష్ట్ర వర్సిటీల చాన్స్‌లర్ అయిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేసి అధికారికంగా ప్రకటిస్తారు.

ఇదిలా ఉండగా, రాష్ట్రంలో రెండో అతిపెద్ద వర్సిటీగా గుర్తిం పు పొందిన కాకతీయ యూనివర్సిటీకి ఈ దఫా కొత్త బాస్ ఎవరు వస్తారనే విషయం హాట్‌టాపిక్‌గా మారింది. వర్సిటీ వాట్సాప్ గ్రూపుల్లోనూ ఫలానా ప్రొఫెసర్ వీసీగా వస్తున్నారని పోస్టులు వెలువడుతున్నాయి. అయితే కేయూలో కీలక పదవిలో కొనసాగుతున్న ప్రొఫెసరే వర్సిటీకి వీసీగా వస్తున్నారని కొందరు.. ఉస్మానియా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీ నుంచి వస్తున్నారని మరి కొందరు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా గతంలో ఎప్పుడూలేని విధంగా ఈ దఫా వర్సిటీలో కొత్త బాస్‌పై

మిగతా 8వ పేజీలో..

ఐదోరోజు బతుకమ్మ వేడుకలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 6 : జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఐదోరోజు బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాలు, చెరువుల వద్ద మహిళలు, యువతులు బతుకమ్మలను ఒకేచోట చేర్చి కోలాటం, ఉయ్యాలపాటలు పాడుతూ అట్ల బతుకమ్మను ఆడారు. మానుకోట పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం, శ్రీభక్తమార్కండేయ ఆలయం, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయం, శ్రీరామాలయంతో పాటు వివిధ కాలనీల్లో ఉన్న ఆలయాల్లో బతుకమ్మ సంబురాలను జరుపుకుని, ప్రసాదాలను పంపిణీ చేశారు.

- కురవి : కురవిలో బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కురవి యూత్ ఆద్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల మైదానంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాదె జ్యోతి, సంగెం రమ, యూత్ సభ్యులు సంగెం భరత్, దుడ్డెల వినోద్, శ్రీనివాస్, నూతక్కి నర్సింహరావు పాల్గొన్నారు.
- మరిపెడ : తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ వేడుకలని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ కొనియాడారు. మరిపెడలోని మండల్ పరిషత్ ఆవరణలో జరిగిన ఐదొద్దుల బతుకమ్మ వేడుకలకు ఆయన హాజరయ్యారు. మహిళల కోలాట నృత్యాలతో జతకలిసి ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలను పూజించే ఆనవాయితీ తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంతమని కొనియాడారు. యుగేందర్‌రెడ్డి, తాజ్‌ద్దీన్, అఫ్జల్, అఫ్సర్, బోరా గంగన్న, అల్వాల ఉపేందర్, కొంపెల్లి సురేందర్, గుండగాని వేణు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


మానుకోటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో బతుకమ్మలు ఆడుతున్న మహిళలు


కురవిలో బతుకమ్మ వేడుకలో ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్


మహిళలతో కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

ప్రజలకు, కార్యకర్తలకు రుణపడి ఉంటా..

- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 6 : తనపై నమ్మకాన్ని ఉంచి గెలిపించిన ప్రజలకు, కార్యకర్తలకు రుణపడి ఉంటానని మహబూబాబాద్ భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆయనకు బొకెలు అందించి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలను మరిచిపోనని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ భూక్య ఉమ, ఎదళ్ల యాదవరెడ్డి, అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్‌పాష, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బోడ రవినాయక్, అంబటి మహేందర్‌రెడ్డి, ఘంట సంజీవ రెడ్డి, చౌడవరపు మోహన్‌రావు, మిట్టకంటి రాంరెడ్డి, ఎడ్ల రమేష్, పోతురాజు రాజు, బానోత్ హరిసింగ్, తాళ్లపల్లి జగన్, నాళ్ల లక్ష్మీనర్సింహారావు, బోనగిరిగిరిధర్‌గుప్తా, ఆకుల శ్రీనివాస్, చిలువేరు సమ్మయ్య, బండి శ్రీను, భూక్య శ్రీనివాస్, రాజుగౌడ్, నిమ్మల శ్రీను, కోడి శ్రీను, శ్యామ్, సల్వాది దిలీప్, గార్లపాటి సాయితేజ, ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ వీవీ.ప్రసాద్, మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, కట్ల వెంకన్న పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



ప్రమాదపుటంచున ప్రయాణం



గీసుగొండ నుంచి పోతురాజుపల్లికి వెళ్లే దారిలో వ్యవసాయ బావి పూర్తిగా శిథిలమై ప్రమాదకరంగా ఉంది. బావి పక్కనే ఉన్న రోడ్డుపై బుంగ పడి ఆందోళన కరంగా ఉంది. ప్రయాణికులు ఎవరైనా అటువైపు నుంచి వస్తే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బావిని, రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- ఫొటోలు : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హనుమకొండ

గుంటగుంటకు సర్వే సాధ్యమేనా..?

● డిజిటల్ క్రాప్ సర్వేపై ఏఈవోల ఆందోళన ● ఉన్న సిబ్బందితో పనిచేయడం కుదరదని నిరసన
● ఏజెన్సీల ద్వారా సర్వే చేపట్టాలని విజ్ఞప్తి ● 17 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

హసన్‌పర్తి, అక్టోబరు 6: రాష్ట్రంలో డిజిటల్ క్రాప్ సర్వేను ఏఈవోలు బహిష్కరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ఏఈవోలపై ఒత్తిడి తేవడంపై 17 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. నిరసనలో భాగంగా జిల్లా వ్యవసాయాధికారులు, జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్‌ని కలిసి విస్తరణాధికారులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

పని ఒత్తిడితో సతమతం

ఇప్పటికే గ్రామ స్థాయిలో సహాయకులు లేకున్నా వ్యవసాయ విస్తరణాధికారులు ఏడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతీ కార్యక్రమాన్ని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే రైతు బంధు, రైతు బీమా వంటి 49 రకాల విధులు నిర్వహిస్తూ సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో డీసీఎస్ విషయంలో సాగులో ఉన్న కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూములలో ప్రస్తుతం ఉన్న 26 వందల మంది ఏఈవోలతో డిజిటల్ క్రాప్ సర్వే చేయించాలని చూడడం సరికాదని ఏఈవోలు అంటున్నారు. కాగా, ఈ సర్వే కోసం 12 వేల మంది సిబ్బంది అవసరం ఉంటుందని, కానీ కేవలం 26 వందల మంది వ్యవసాయ విస్తరణాధికారులతోనే సర్వే చేయించాలని ప్రభుత్వం చూస్తోందన్నారు.

వేధింపులు

ఒక రైతుకు తనకున్న వ్యవసాయ భూమిలో వేసున్న పంటల నమోదులో గుంటగుంటకు సర్వే చేసి రిపోర్టు ఇవ్వడం విస్తరణాధికారులకు సాధ్యమయ్యే పనికాదన్న విమర్శలున్నాయి. 60 శాతం మహిళా సిబ్బంది ఉన్న ఈ శాఖలో ప్రతీ గుంటకు ఫొటో క్యాప్చర్‌తో పాటు పంట నమోదు, ఇతర వివరాలను నమోదుచేయడం సాధ్యమయ్యేపని కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే డిజిటల్ క్రాప్ సర్వే సమస్యకు పరిష్కారం చూపకుండా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధిత ఏఈవోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధులకు హాజరవుతున్నప్పటికీ వారికి సాధారణ సెలవుగా పరిగణిస్తూ మెమోలు జారీ చేస్తున్నారని తలలు పట్టుకుంటున్నారు.



మంత్రి తుమ్మలకు వినతి పత్రాన్ని అందజేస్తున్న జాక్ నేతలు

రాష్ట్ర వ్యాప్త నిరసనలు

రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వేపై తీసుకున్న నిర్ణ యంతో ఏఈవోలపై అదనపు పనిభారం పడుతోందని, వెంట నే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటు ఏజెన్సీ ల ద్వారా సర్వే పనులు చేయించాలని కోరుతూ ఏఈవోలు రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏఈవోల సమస్యను పట్టించుకోకుండా జాప్యం చేస్తుండడంతో నిరసనలు 17వ రోజుకు చేరుకున్నా యి. రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆందోళనలు తీవ్రం కాకుండా వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని జాక్ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఏజెన్సీకి అప్పగించాలని డిమాండ్

కేంద్ర ప్రభుత్వ విధివిధానాల ప్రకారం ప్రతీ రాష్ట్రం వివిధ ఏజెన్సీల ద్వారా వ్యవసాయ శాఖ సిబ్బంది పర్యవేక్షణలో ఈసర్వేలు చేయించాల్సిందిగా ఆదేశాలు న్నాయి. ఆ ప్రకారమే మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిస్సా వంటి రాష్ట్రాలలో ప్రైవేటు ఏజెన్సీల ద్వారా సర్వేలు కొనసాగుతున్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చాలీచాలని ఏఈవోలతో ఈ సర్వే నిర్వహించాలని చూడడం పట్ల తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏజెన్సీల ద్వారా వివిధ రాష్ట్రాలలో చేపడుతున్న సర్వే వివరాలను ఇప్పటికే వివిధ జిల్లాల వ్యవసాయ అధికారులకు, కలెక్టర్లకు, ప్రభుత్వ ప్రతినిధులకు, వ్యవసాయ శాఖ మంత్రికి, డైరెక్టర్‌కు వివరించినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఏఈవో జాక్ నాయకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏఈవోలపై పెరుగుతున్న ఒత్తిడిపై సానుకూల దృక్పథంతో ప్రైవేటు ఏజెన్సీల ద్వారా సర్వే నిర్వహించి ఏఈవోలపై పనిభారాన్ని తగ్గించాలని జాక్ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ఎస్సారెస్పీ కెనాల్‌కు బుంగ

టెక్స్‌టైల్ పార్కు ముప్పు

ఎస్సారెస్పీ ప్రధానకాలువతో పాటు ఉపకాలువలకు నీరు వదలటంతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ప్రధాన కాలువ వద్ద పలుచోట్ల బుంగలు ఏర్పడ్డాయి. దీంతో కాలువ స్టోనింగ్ శిథిలమై కాలువలో ప్రవహించే నీరు బయటికి వచ్చే ప్రమాదం పొంచి ఉంది. నీటి ప్రవాహం పెరిగితే టెక్స్‌టైల్ పార్కులోకి కాలువ వరద నీరు చేరే అవకాశం ఉంది. ఇక్కడే కాకతీయ కెనాల్ పొడువునా ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు మాత్రం ఇదేమీ పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే స్థానిక రైతులు కోరుతున్నారు.

- ఫొటో : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హనుమకొండ

గోవా రైలుకు పచ్చజెండా

సికింద్రాబాద్ నుంచి ప్రారంభించిన.. కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్/హైదరాబాద్, అక్టోబరు 6 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు సర్వీసు అందుబాటులోకి రావడం తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి వాస్కో డ గామా బై వీక్లీ రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇప్పటి వరకు సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు సర్వీసు లేదన్నారు. గతంలో గోవాకు వెళ్లాలంటే పలు స్టేషన్లలో రైళ్లు మారాల్సి వచ్చేదని తెలిపారు. సికింద్రాబాద్ నుంచి నేరుగా గోవా వెళ్లే కొత్త రైలు కర్ణాటక వాసులకూ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు వచ్చే ఏడాది పూర్తవుతాయని వెల్లడించారు. చర్లపల్లి స్టేషన్ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లనూ ఆధునీకరిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మెట్రో కారిడార్ 4, 9ను మార్చాలని బీజేపీ నేతల వినతి

హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశకు సంబంధించిన కారిడార్ 4, 9లో మార్పులు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. తాము ప్రతిపాదించిన రూట్‌లో ఈ కారిడార్లు ఏర్పాటు చేస్తే 35 కి.మీ. మేర దూరం తగ్గుతుందని, తద్వారా ప్రాజక్టు ఖర్చు కూడా తగ్గుతుందని చెప్పారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. "మెట్రో అధికారులు విడుదల చేసిన రూట్‌మ్యాప్ ప్రకారం కారిడార్ 4 నాగోల్ నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు 36 కి.మీ. ఉంటుంది. కారిడార్ 9శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫోర్త్ సిటీ వరకు 40కి.మీ. ఉంటుంది. అంటే మొత్తం 76కి.మీ. మెట్రో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీని బదులు నాగోల్-ఎల్బీనగర్-మందమల్లమ్మ-బాలాపూర్ చౌరస్తా-శివాజీ చౌక్-ఆర్‌సీఐ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-మహేశ్వరం గేట్-కందుకూరు ఫోర్త్ సిటీ వరకు మెట్రో లైను ఏర్పాటు చేస్తే 41 కి.మీ.తో పూర్తి చేయవచ్చు" అని శ్రీరాములు యాదవ్ వివరించారు. ఈ రూట్‌మ్యాప్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని.. ఆయన సూచన మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మెట్రో ఎండీకి అందజేస్తామని శ్రీరాములు యాదవ్ పేర్కొన్నారు. కాగా, బంజారాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీ సీతారాంనాయక్ డిమాండ్ చేశారు.



వాస్కో డ గామా రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ నుంచి మరిన్ని కథలు రావాలి

- ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్
- కథ-2023 సంకలనం ఆవిష్కరణ
- కథ కాల స్థితిగతులను రికార్డు చేస్తుంది: ప్రముఖ కవి శివారెడ్డి
- అమెరికా తరువాత తెలుగులోనే కథా సంకలనాల సిరీస్: వాసిరెడ్డి

ఖమ్మం సాంస్కృతికం, అక్టోబరు 6: తెలంగాణ ప్రాంతం నుంచి మరింత విరివిగా కథా సాహిత్యం రావాల్సి ఉందని 'ఆంధ్రజ్యోతి' ఎడిటర్ కె.శ్రీనివాస్ ఆకాంక్షించారు. వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ సంపాదకత్వంలో వెలువడిన కథ-2023 సంకలనాన్ని ఆయన ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ప్రముఖ కవి కె.శివారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. కవి, విద్యావేత్త రవి మారుత్ అధ్యక్షతన జరిగిన సభలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం నుంచి మంచి కథకులు, కథలు వస్తున్నా ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆ సంఖ్య కొంత తక్కువగానే ఉందన్నారు. సంకలనాల ప్రచురణకర్తలు ప్రాంతాల సమతుల్యాన్ని పాటిస్తే మంచిదన్నారు. సమాజంలో వస్తున్న అనేక మార్పులను కథకులు తమ వస్తువులుగా ఎంచుకుంటుండటంతో కథ భవిష్యత్ తరాలకు చరిత్ర అవుతుందన్నారు. కథా సంకలనాల్లో ప్రాంతీయ సమతుల్యం లేకపోతే ఈ ప్రాంతంలో మంచి కథకులు, కథలు లేవన్న అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. 1910ల్లోనే తెలంగాణ ప్రాంతం నుంచి కథలు వచ్చాయని, 1917 వరకు విస్తృతి పెరిగి వందల కథలు వచ్చాయన్నారు. కథా సంకలనం సిరీస్‌ను గత 34 ఏళ్లుగా నిరాటంకంగా నిర్వహిస్తుండటం సాధారణ విషయం కాదన్నారు. కథ కాల స్థితి గతులను రికార్డు చేస్తుందని కే శివారెడ్డి అన్నారు. ప్రపంచంలో ఏ మార్పులు సంభవిస్తున్నాయో కథకులు తమ కథల్లో రికార్డు చేస్తున్నారని చెప్పారు. వాసిరెడ్డి నవీన్ మాట్లాడుతూ 'షార్ట్ స్టోరీస్' పేరుతో అమెరికాలో 1915లో మొదలైన సిరీస్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. అమెరికా తరువాత తెలుగులోనే కథా సంకలనాల సిరీస్ వస్తోందన్నారు. పాపినేని శివశంకర్ మాట్లాడుతూ కథల ఎంపికలో తాము ప్రాంత, వర్గ, కుల బేధాలు చూడబోమన్నారు. ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఈ కథలను ప్రముఖ విశ్లేషకురాలు పీ జ్యోతి పరిచయం చేశారు.



కథ-2023 సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, చిత్రంలో ప్రముఖ కవి కే శివారెడ్డి తదితరులు

సీతాఫలం.. యమ పిరం..

● నగరంలో కిలో రూ.200పైనే.. ● ఇబ్బందుల్లో వినియోగదారులు



హనుమకొండలో రోడ్డు పక్కన సీతాఫలాలను విక్రయాలు చేస్తున్న ప్రజలు

బాలసముద్రం, అక్టోబరు 6: శీతాకానికి ముందే సీతాఫలాలు నగరానికి చేరుకున్నాయి. ప్రతీ సంవత్సరం శీతాకాలంలో మూడు నెలల పాటు సీతాఫలాల విక్రయాలు నగరంలో జోరుగా సాగుతుంటాయి. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్, నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు సీతాఫలాలను డబ్బాలలో పెట్టి విక్రయాలు జరుపుతుంటారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో సీతాఫలాల విక్రయాలు మొదలయ్యాయి. బుధవారం పండ్లు కొనుగోలు చేయడానికి ఆయా ప్రాంతాలకు వచ్చిన ప్రజలు ధరలను చూసి వెనుదిరిగారు. ప్రస్తుతం సీతాఫలాలు ధరలను చూసి బెంబెలెత్తిపోతున్నారు. మంచి ఫలాలకు కిలో ధర రూ.200 నుంచి రూ.250 వరకు వ్యాపారులు విక్రయిస్తున్నారు. దీంతో కొందరు కొనుగోలుదారులు వారు అడిగిన కాడికి ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు.

ఇతర ప్రాంతాల నుంచి నగరానికి..

సీతాఫలాలను జనగామ జిల్లా, సిద్దిపేట, ఇతర జిల్లాల నుంచి ఎడ్ల బండ్లు, ప్రత్యేక వాహనాల్లో తీసుకొచ్చి విక్రయాలు చేస్తున్నారు. సీజన్ కావడంతో ప్రజలు కొనుగోలు చేయడానికి ముందుకొచ్చినప్పటికీ ధరలను చూసి జంకుతున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండాల్సిన ధరలు ఒక్కసారిగా పెరగడంతో ప్రజలు కొనుగోలు చేయలేకపోతున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం సీతాఫలాలకు డిమాండ్ పెరిగిందని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. ఒకవైపు అధిక వర్షాలు కురువడంతో ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చిన సీతాఫలాలను కొంత మంది సిండికేట్‌గా మారి ఎక్కువ ధరలు పెంచి విక్రయాలు జరుపుతున్నట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు. చిన్న సైజు ఉన్న సీతాఫలాలు కిలోకు రూ.150 ఉండగా, పెద్ద సైజులో ఉన్నవి కిలో ధర రూ.200 నుంచి రూ.250 వరకు పలుకుతోంది.

వివిధ రూపాల అలంకరణలో దుర్గామాత


మానుకోటలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శాకంబరి అలంకరణలో దుర్గామాత అమ్మవారు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు6 : జిల్లా కేంద్రంలో శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సావాల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారందుర్గామాత అమ్మవారి విగ్రహాలను వివిధ రూపాల్లో అలంకరించారు. పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో శాకంబరీ అలంకరణలో ఆలయ కమిటీ నిర్వాహకులు అలంకరించారు. చౌడవరపు మోహన్‌రావు, మంజువాణి, ఇమ్మడి రవికుమార్, గీతారాణి, శ్రీరంగం కిషోర్, సుభాషిణి, సుజాత పాల్గొన్నారు.

● మహబూబాబాద్‌లోని శ్రీపోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను లలితాత్రిపురసుందరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పమ్మి సనాతనాచారి, కమిటీ బాధ్యులు హరికిషన్, సతీష్, నాగమల్లేశ్వరచారి, హరిక్రిష్ణ, మాధవాచారి, బిక్షమయ్య, రాజేష్, పూర్ణచందర్, వీరభద్రాచారి, శివప్రసాద్ పాల్గొన్నారు.

● కేసముద్రం : కేసముద్రంస్టేషన్ ఆర్యవైశ్య భవన్‌లో దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శాకాంబరీ అలంకరణలో అమ్మవారిని అలంకరించారు. శ్రీమాత వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో శ్రీవాసవి మిత్రమండలి ఆధ్వ ర్యంలో ఉదయం గోపూజ, చండీ హోమం, అభిషేకం, అనం తరం 44 జంటలతో వ్యాపార వృద్ధి వ్రతం, వన్యహోమం నిర్వహించారు. కార్యక్రమంలో తొనుపునూరి భాస్కర్, వోలం ప్రభుకిరణ్, చిల్లంచర్ల సతీష్, సామ ప్రసాద్, బోగోజు నాగేశ్వ రాచారి, తాటికొండసాగర్, బోగోజు వేణుగోపాలాచారి, కొత్తపల్లి శేఖర్, సామ ప్రకాశ్, రాపోలు శ్రీనివాస్, శ్రీరాంచంద్రస్ కుమార్, కిరణ్, బోనగిరి శ్రీకాంత్, మాలె రవి, వోమ సంతోష్, లెంకలపెల్లి సంతోష్ పాల్గొన్నారు.


గూడూరు సామాజిక ఆరోగ్యకేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్


కేసముద్రంలో ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కేక్ తినిపిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి

ఘనంగా ఎమ్మెల్యే మురళీనాయక్ జన్మదిన వేడుకలు

కేసముద్రం, అక్టోబరు 6 : కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పుట్టినరోజు వేడుకలు డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్‌కట్ చేసిన అనంతరం 30 మంది జీపీ సిబ్బంది, ఆశవర్కర్లకు చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు ముదిగిరి సాంబయ్య, తరాల వీరేష్, సామ సుధాకర్‌రెడ్డి, బదావత్ పవన్‌కళ్యాణ్, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, నరేటి కొమురయ్య, నర్సింగోజు ప్రభురాణి, కీర్తి సురేందర్, జాటోత్ లక్ష్మణ్, రమేష్, రియాజ్ పాల్గొన్నారు. కేసముద్రం పొట్టి శ్రీరాములు సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరుకాకుండా గూడూరు వైపునకు వెళ్లిపోవడం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

● గూడూరు : మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే జన్మదిన కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, నియోజకవర్గ నాయకులు బొయినపల్లి సతీష్‌రావు, చంటిస్వామి, యాకయ్య, మాదాసు రమేష్, పద్మ పాల్గొన్నారు.

గూడూరుకు చేరిన బతుకమ్మ చీరలు

గూడూరు, అక్టోబరు 6 : ఏజెన్సీ ప్రాంత గ్రామైక్య సంఘాల మహిళలకు బతుకమ్మ కానుకగా అందించే చీరలు గూడూరుకు చేరుకున్నాయి. ఇందిరాక్రాంతి పథకం (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలలో గ్రామైక్య సంఘాల మహిళలకు ఈ చీరలను అందించనున్నారు. సుమారు 3 వేల చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

తుది ఘట్టానికి కొత్త వీసీ ఎంపిక ప్రక్రియ

(5వ పేజీ తరువాయి)

విస్తృతంగా చర్చ సాగుతోంది. అలాగే కాకతీయ యూనివర్సిటీ నుంచి ఒక్కరిద్దరు ప్రొఫెసర్లను రాష్ట్రంలోని ఇతర వర్సిటీలకు వీసీలుగా ప్రభుత్వం నియమిస్తోందనే ప్రచారం తీవ్రస్థాయిలో ఊపందుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో పలువర్సిటీలల్లో కేయూ నుంచి ఒక్కరిద్దరు ప్రొఫెసర్లు వీసీలుగా పని చేశారు. త్వరలోనే రాష్ట్రంలో పలు వర్సిటీలకు వీసీలను అధికారికంగా ప్రకటిస్తారని వర్సిటీ వర్గాలు భావిస్తున్నాయి.

సామాజికసేవకు మారుపేరు కాళోజీవాకర్స్

● గౌరవ అధ్యక్షుడు డోలి సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 6 : సామాజిక సేవకు మారుపేరుకాళోజీ వాకర్స్ అని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ పరిధిలోని అనంతారంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని అధ్యక్షుడు నామిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ 2012లో ఏర్పాటు చేయడం జరిగిందని, నాటి నుంచి నేటి వరకు అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. తెలంగాణలో కాళోజీవాకర్స్ బెస్ట్‌వాకర్స్ అసోసియేషన్‌గా గుర్తింపు పొందిందని, ఈ ఒరవడిని మున్ముందు కొనసాగిస్తామని చెప్పారు. మహనీయులు కాళోజీ ఆశయలను ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. ముఖ్య సలహాదారులు షైన నాగయ్య, శ్రీనివాస్, విష్ణువర్ధన్, వెంకన్నమధుసూదన్‌రెడ్డి, గోనె శ్యాంరావు, సతీష్‌రెడ్డి, వెంకన్న, ఉపేందర్, శ్రీనివాస్,ప్రభాకర్, దామోదర్, రవీందర్, సదానందం, మెంతుల శ్రీను, దేవేందర్‌రెడ్డి, మహేష్, పరమాత్మచారి పాల్గొన్నారు.

'ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత'


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కాంగ్రెస్ నేత యుగేందర్‌రెడ్డి

మరిపెడ, అక్టోబరు 6 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా కాంగ్రెస్ నేత వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మరిపెడ మండల్ పరిషత్‌లోని సభావేదిక ఏర్పాటు చేసిన దుర్గమ్మ తల్లి విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు జరిపి శ్రీరంగం శ్రీనివాస్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, అన్నదాత శ్రీరంగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన నాయకులు


హైదరాబాద్‌లో ఝాన్సీ రెడ్డిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తొర్రూరు, అక్టోబరు 6 : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని ఆదివారం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. రెండురోజుల క్రితం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని షాపింగ్ మాల్ ఓపెనింగ్ సందర్భంగా ప్రమాదంలో కాలు విరగడంతో హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నేతలు పరామర్శించి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పీసీసీ సభ్యుడు కె.నిరంజన్‌రెడ్డి, నాగిరెడ్డి, నరేందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి, కిషన్‌యాదవ్ ఉన్నారు.


తొర్రూరు పట్టణంలో గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు


మరిపెడ మండలం ఎల్లంపేట హైస్కూల్‌లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


సాదిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో సమావేశమైన పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కొత్తగూడ, అక్టోబరు 6 : మండలంలోని సాదిరెడ్డిపల్లి గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ, ఉన్నత పాఠశాలలో 2000-2001 టెన్త్‌బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. తొలుత అప్పటి ఉపాధ్యాయులను పూలుచల్లుతూ స్వాగతం పలికారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ప్రస్తుత హెచ్‌ఎం కల్తీ శ్రీను, పూర్వవిద్యార్థులు దాసరి సునీల్‌రెడ్డి, అంబటి విక్రం రెడ్డి, నూనావత్ రాజు, వాసం మహేందర్, అశోక్, సతీష్, సంతోష్, రవి, వీరన్న, సమ్మయ్య, కృష్ణ, వెంకన్న, రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎల్లంపేట హైస్కూల్‌లో..

● మరిపెడ రూరల్ : ఎల్లంపేట హైస్కూల్‌లో 1989-90 చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనంగా కలుసుకున్నారు. వారి సంతోషానికి అవదులులేవు. ఈ సందర్భంగా ఆనాటి గురువులు మేషక్, సట్టు సోమయ్య, హెచ్‌ఎం భాస్కర్‌రావు మాట్లాడుతూ రక్త సంబంధం కన్నా స్నేహ సంబంధం గొప్పదన్నారు. గత నెలలో సంభవించిన భారీ వరదలతో పాఠశాల తీవ్రంగా నష్టపోయిందన్నారు. స్కూల్ దుస్థితిని గుర్తించిన 1989-90 బ్యాచ్ విద్యార్థులు కొండం సత్యనారాయణ రూ.లక్ష, కొండం రమేష్‌బాబు రూ.20 వేలు, బోడ వీరన్న రూ.10 వేలు, అజ్మీరా భాషా రూ.10 వేలు, ఈర్ల వెంకటేశ్వరరావు రూ.10 వేలు, విస్సంపల్లి విద్యార్థుల బ్యాచ్ నుంచి రూ.10 వేలు, గండి శ్రీనివాస్ రూ.5వేలు సహాయాన్ని ఈ సందర్భంగా ప్రకటించి, పాఠశాలను ఆదుకుంటున్నారన్నారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు రవీందర్, రమేష్, రాము, రామచంద్రు, గోపాల్, దశరథ, మల్సూర్, బాలాజీ, ముత్తయ్య, అర్జున్‌సింగ్, హేమలత, అలివేలు, రాధ, జయమ్మ, శ్రీలక్ష్మి, జ్యోత్స్న, ఎస్.లక్ష్మి, జి.జ్యోతి, సులోచన, అరుణ, కళావతి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ పాల్గొన్నారు.

తొర్రూరు పట్టణంలో..

● తొర్రూరు : పట్టణంలోని సమత కళాశాలలో 2001-2004లో డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి స్మృతులను నెమరువేసుకుంటూ ఉత్సాహంగాగడిపారు. అధ్యాపకులతో అనుబంధం, పెంచుకున్న స్నేహబంధాలను నెమరువేసుకుని పాఠాలు చెప్పిన గురువులు వెంకన్న, రామ్మూర్తిలను ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు మనోజ్ కుమార్, వీరన్న, హైమావతి, సరస్వతి, స్వప్న, సరిత, మౌనిక, మహేష్, భవాని ఉన్నారు.

'కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి'

కేసముద్రం, అక్టోబరు 6 : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఎంసీపీఐ మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిళి, సహాయ కన్వీనర్ జాటోత్ బిచ్చానాయక్ డిమాండ్ చేశారు. కేసముద్రంలో ఆదివారం వారు మాట్లాడుతూ రైతులకు వివిధ కారణాలతో రుణమాఫీ చేయలేదని, రూ.2 లక్షలకుపైగా ఉన్న రుణాలను మాఫీ చేయలేదని అన్నారు. నాలుగేళ్లుగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు బిల్లులు చెల్లించడంలేదని తెలిపారు. బతుకమ్మ చీరలకు బదులుగా రూ.500 నగదు ఇస్తామని ప్రకటించి నేటికి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించాలని డిమాండ్ చేశారు.

'గీత కార్మికుల సమస్యలు పరిష్కారం'

తొర్రూరు, అక్టోబరు 6 : ఐక్యతతోనే గీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం తొర్రూరులోని వికాస్ పాఠశాలలో కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్సవ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం సంఘంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారిని సత్కరించారు. నాయకులు అశోక్, మహేష్, వెంకటేశ్వర్లు, శేఖర్, కమలాకర్, రవి, చామకూరి ఐలయ్య ఉన్నారు.


ప్రతిభ కనబర్చిన వారిని సత్కరిస్తున్న గౌడ సంఘం సభ్యులు

మర్కటం.. దాహార్తి సంకటం..!?


నీటిని తాగుతున్న వానరం

బయ్యారం, అక్టోబరు6 : దాహార్తి తీర్చుకునేందుకు ఓ మర్కటానికి సంకట పరిస్థితి ఏర్పడింది. స్థానిక గట్టు ముఖాంభిక ఆలయం వద్ద వానర సమూహం భారీగా ఉంది. అందులోని ఓ మర్కటం ఆలయపై భాగం నుంచి పైప్‌ద్వారా వస్తున్న వర్షపునీటిని వడిసి పట్టి దాహార్తి తీర్చుకునేందుకు పడరాని పాట్లు పడింది. మొదట పైప్‌లోంచి నీళ్ల ఎక్కడి నుంచి వస్తున్నాయో బోధపడని వానరం కాసేపు అటుఇటు తనుకులాడింది. తరువాత నీళ్ల ఎక్కడి నుంచివస్తే ఏంటి అన్నట్లుగా చేతులతో వడిసి పట్టి దాహార్తి తీర్చుకుంది. చివరకు దాహార్తి తీరడంతో అక్కడి నుంచి వెళ్లిపోయింది. కాగా, మర్కటం దాహార్తి కోసం పడుతున్న ఇక్కట్లను భక్తులు ఆసక్తిగా తిలకించగా.. ఈ దృశ్యాన్ని 'ఆంధ్రజ్యోతి' తన కెమెరాలో బంధించింది.

మిర్చితోటకు గడ్డిమందు పిచికారి

గార్ల అక్టోబరు 6 : తిర్లాపురం తండాకు చెందిన జర్పుల వాల్యానాయక్ ఎకరం మిర్చితోటకు గుర్తు తెలియని ఆగంతకులు శనివారం రాత్రి గడ్డిమందు పిచికారి చేసి, పంటకునష్టపెట్టడంతో ఆదివారం రైతుకన్నీటి పర్యతమయ్యాడు. ఏపుగా పెరిగిన తోటను నష్టపెట్టడం కోసం ఈచర్యలకు పాల్పడి ఉంటారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని వాల్యానాయక్ వాపోయారు. సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని వాల్యా తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నవీన్‌కుమార్



మరిపెడ రూరల్, అక్టోబరు 6 : ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా బుర్హాన్‌పురానికి చెందిన గుగిళ్ల నవీన్‌కుమార్ మాదిగను ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం బుర్హాన్‌పురంలో నవీన్‌కుమార్ మాట్లాడారు. తనను మండల అధ్యక్షుడిగా నియమించిన మంద కృష్ణమాదిగకు కృతజ్ఞతలు తెలియజేశాడు. గుగ్గిళ్ల వీరయ్యమాదిగ, దుప్పెల్లి అనిల్‌మాదిగ, శాగంటి రమేష్‌మాదిగ, పోలేపాక ప్రవీణ్‌మాదిగ, ఇరుగు రవిమాదిగ, జినుక స్వామి మాదిగ, హనుమకొండ రంగన్న, వెంకన్న, మధు పాల్గొన్నారు.

'లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం'


నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ సభ్యులు

పెద్దవంగర, అక్టోబరు 6 : పేదల అభ్యున్నతికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో చేపట్టిన సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ పెద్దవంగర నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, సామాజిక సేవారంగాల్లో లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమనన్నారుపెద్దవంగర లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఏదునూరి శ్రీనివాస్ (సిరి), కార్యదర్శిగా ఏదునూరి రేణుక,కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ పూర్వ గవర్నర్ లక్ష్మీనరసింహారావు, విశ్వేశ్వరరావు, తమ్మెర శారద, కిరణ్‌కుమార్, శ్రీదేవి, వెంకన్న, తొర్రూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నవీన్, సురేష్, ఎర్ర వెంకన్న, సతీష్, లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి, రవి, సోమన్న, సుభాష్, మల్లికార్జునాచారి పాల్గొన్నారు.

రైతు కూలీల జీవితాలు మారలేదు

● ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి

బయ్యారం, అక్టోబరు 6 : దేశంలో పాలకులు మారిన రైతు కూలీల జీవితాలు మారడంలేదని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొక్కల భాస్కర్ ఆరోపించారు. ఆ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం కొత్తపేటలో జరిగింది. ఈ కౌన్సిల్‌లో వారు పాల్గొని మాట్లాడారు. నాయకులు పొమ్మయ్య, ఊక్లా, మదార్, సరళ, బాబు, సరిపొద్దిన్, రామచంద్రు, కోటమ్మ, వెంకన్న, ఉపేందర్, కొమరయ్య, బాలయ్య, గణేష్, రంగన్న, చిట్టిబాబు, అచ్చయ్య, సారక్క, సరిత పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలి

● సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

గార్ల అక్టోబరు 6 : దేశవ్యాప్తంగా శ్రమను నమ్ముకొని జీవితం వెళ్లదీస్తున్న అసంఘటిత రంగా కార్మికులకు కేంద్రప్రభుత్వం కనీస వేతన చట్టం అమలు చేయాలి సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం గార్ల వర్తక సంఘం భవనంలో సీఐటీయూ హమాలీ సీపీఎం గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని, ఆయన మాట్లాడారు. మహాసభలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, కవిత, భూక్యా హరినాయక్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, ఈశ్వర్‌లింగం, అలవాల రామకృష్ణ, వీరభద్రం, ఇస్మాలీ, అంబటి వీరస్వామి, మల్లయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

పోలీస్, ప్రెస్‌క్లబ్‌ల మధ్య క్రికెట్ పోటీలు


పోలీస్, మీడియా సభ్యులకు జరిగిన క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న సీఐ రవికుమార్

గార్ల అక్టోబరు 6 : మండల పరిధిలోని మర్రిగూడెం సమీపంలో గల వెంకటేశ్వర మిని స్టేడియంలో ఆదివారం గార్ల బయ్యారం పోలీసులకు రెండు మండలాల ప్రెస్‌క్లబ్ సభ్యులకు స్నేహపూర్వక క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈపోటీలను సీఐ బి.రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గార్ల, బయ్యారం ఎస్సైలు జీనత్‌కుమార్, తిరుపతి, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

రచయిత్రి యాకమ్మకు సన్మానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 6 : పట్టణానికి చెందిన రచయిత్రి, ఉపాధ్యాయురాలు తాళ్లపల్లి యాకమ్మను అక్షరయాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం అక్షరయాన్ ఆధ్వర్యంలో 55 మంది రచయిత్రులను సన్మానించారు. రవీంద్రభారతిలో అక్షరయాన్ ఆధ్వర్యంలో రాసిన బతుకమ్మ వ్యాసాలు మొత్తం ఒక్కొక్క పువ్వేసి చందమామ అనేపేరుతో పుస్తకంగా ముద్రించిన తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ రవీంద్రభారతిలో పుస్తకావిష్కరణ చేసి రచయిత్రులకు చీరలు అందజేసి ఘనంగా సన్మానించారు. అక్షరయాన్ అధ్యక్షుడు అయినంపుడి లక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ కార్యదర్శి మామిడి హరిక్రిష్ణ, ఓయూ ప్రొఫెసర్ అండమ్మ, ఉరిమళ్ల సునంద, విశ్వైక, సరస్వతి, రచయితలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ


జయమ్మ మృతదేహం వద్ద నివాళ్లర్పిస్తున్నఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి, అక్టోబరు 6 : మాజీ ఎంపీటీసీ వద్దుల సురేందర్‌రెడ్డి తల్లి జయమ్మ ఆదివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్ జయమ్మ మృతదేహం వద్ద నివాళ్లులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్‌లు జయమ్మ మృతదేహం వద్ద నివాళ్లర్పించారు. వారి వెంట ఆయా పార్టీల నాయకులు అంబటి వీరభద్రం, బండి శ్రీను, మేక దామోదర్‌రెడ్డి, సోమిశెట్టి శ్రీనివాస్, కొర్ని రవీందర్‌రెడ్డి, బజ్జూరి పిచ్చిరెడ్డి, రవినాయక్, రాజునాయక్, బోడ శ్రీను, బాదె నాగయ్య, బెడద వీరన్న పాల్గొన్నారు.

'ప్రశ్నించినందుకు బ్లాక్‌మెయిల్ చేస్తుంది'


తట్టుపల్లిలో మాట్లాడుతున్న డీవై.గిరి

కురవి, అక్టోబరు 6 : ఓటరు లిస్టుల అవకతవకలపై తట్టుపల్లి గ్రామ కార్యదర్శి నాగలక్ష్మిని ప్రశ్నించినందుకు ఆత్మహత్యాయత్నం పేరిట తన ను బ్లాక్‌మెయిల్ చేస్తుందని కాంగ్రెస్ నాయకుడు, ఇండిపెండెంట్ జర్నలిస్టు దొంతు యాదగిరి అన్నారు. తట్టుపల్లిలో ఆదివారం గ్రామస్థుల సమక్షంలో ఆయన మాట్లాడారు. పలువురి రాజకీయ నాయకుల ప్రమేయంతో తట్టుపల్లిలో వార్డుల విభజన కొందరి ఇష్టానుసారంగా చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయమై తాను ప్రశ్నించి, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన కారణంగా మండలంలోని ఏడుగురు కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు అధికారులు ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో ఏడుగురు కార్యదర్శులు కలిసి కుమ్మక్కై నాగలక్ష్మితో దోమల ఫాగింగ్ రసాయనం తాగినట్లు నటించి, ఆస్పత్రికి తరలించారని ఆరోపించారు. తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. కార్యదర్శి నాగలక్ష్మి గ్రామంలో ఉండకుండ అప్ అండ్‌డౌన్ చేసుందని, విధులకు తన ఇష్టారీతిన వస్తుందన్నారు. గ్రామస్తులతో దురుసుగా ప్రవర్తిస్తుందని, అధికారులు తనను ఏమి చేయలేరని గ్రామస్థుల ఎదు ట చెబుతుందని తెలిపారు. అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తనపై తప్పుడు కేసులు తొలగించి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'కార్యదర్శిని వేధించిన గిరిని అరెస్టు చేయాలి'

కురవి, అక్టోబరు 6 : తట్టుపల్లి గ్రామ కార్యదర్శి నాగలక్ష్మిని వేధించిన దొంతు యాదగిరిని తక్షణమే అరెస్టు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న, జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కురవి అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగలక్ష్మి దళితురాలైనందుకే డీవై.గిరి వేదిస్తున్నారని, దళితులపై చులకనభావం తగదన్నారు. గిరిని అరెస్టు చేసే వరకు ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్‌నాయక్, చాగంటి రమేష్, వీరస్వామి, గొల్లపల్లి రజినీకాంత్, నీరుడు సామేల్, మిర్యాల లక్ష్మయ్య, ఇరుగు వెంకన్న, రవీందర్, కందిపాటి వీరన్న, జంగం రవి, మహంకాళి మల్లయ్య పాల్గొన్నారు.

మా గోడును పట్టించుకోండి

● చంద్రుగూడెంలో భూ బాధితుల ఆందోళన

గూడూరు, అక్టోబరు 6 : మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలకు కేటాయించిన భూములను కోల్పోతున్న రైతులు కన్నీరు, మున్నీరుగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు తమ గోడును పట్టించుకోవాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదివారం భూబాధిత కుటుంబాలకు చెందిన వారు ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల శిలాఫలకాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ. గత నాలుగేళ్లుగా తమ భూముల కోసం న్యాయంగా పోరాడుతున్నామన్నారు. న్యాయస్థానం పాఠశాలకు కేటాయించిన భూముల్లో భవన నిర్మాణ పనులు చేపట్టవద్దని అధికారులకు ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. అయినప్పటికి ఏ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదన్నారు. తమ భూములను తాము పొందేందుకు అనేక రకాలుగా నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రభుత్వ అధికారులు తమ గోడును ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయస్థాన ఉత్తర్వులను అనుసరించి తమ భూముల్లో నిర్మాణ పనుల సామగ్రిని తొలగించాలని వేడుకుంటున్నారు. తమ భూములను తమకు ఇప్పించాలని, లేని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యమని చెప్పారు. భూక్య నాగమణి, భూక్య కమల, భూక్య ఆశ, వెంకటేష్ పాల్గొన్నారు.

ఇళ్లు కూల్చారు.. రోడ్డు వేయడం మరిచారు

● సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజమౌళి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 6 : పత్తిపాక రోడ్డు వెడల్పులో భాగంగా నిరుపేదల ఇండ్లను కూల్చారు.. రోడ్డు వేయడం మాత్రం ఆలస్యం చేస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సమ్మెట రాజమౌళి అన్నారు. మహబూబాబాద్ శివారు పత్తిపాకలో సీపీఎం శాఖ మహాసభను ఆదివారం నిర్వహించారు. సీనియర్ నాయకురాలు పులుగుజ్జు మల్లమ్మ పార్టీ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా హాజరైన రాజమౌళి మాట్లాడుతూ నెహ్రూ సెంటర్ నుంచి పత్తిపాక మీదుగా రజాలీపేట వరకు రోడ్డువెడల్పులో భాగంగా అనేక మందిపేదల ఇండ్లను మునిసిపల్ అధికారులు కూలగొట్టారని చెప్పారు. వెంటనే రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరారు.